www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 15 డిసెంబర్ 2022
5
తిరుపతి

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

**ప్రజాశక్తి - తిరుమల**

అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ఎం.కుమార్ రెడ్డి టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. టిటిడి పరిపాలన భవనంలో జేఈఓ వీరబ్రహ్మంకు ఈ మేరకు చెక్కును అందజేశారు

# మాండూస్ తుపాను బాధితులను ఆదుకోండి

**ఆర్డీవో కార్యాలయం ఎదుట వ్యకాసం ధర్నా**
**నిర్వాసితులకు అందని నగదు, నిత్యావసరాలు**
**రైతులకు ఎకరాకు రూ.15వేలివ్వాలని డిమాండ్**

**ప్రజాశక్తి - గూడూరు**

మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు, లోతట్టుప్రాంత ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సహాయ సహకార చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు సిపిఎం కార్యాలయం నుండి బాధితులు ప్రదర్శనగా ముత్యాలపేట మీదుగా టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకుని గూడూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు, నాయుడుపేట, వెంకటగిరి తదితర మండలాల్లో మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్‌చేశారు. మళ్లీ నారు పోసుకునేందుకు వీలుగా విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. తిరుపతి జిల్లావ్యాప్తంగా 226 కోట్లు ప్రాథమికంగా నష్టం వాటిల్లిందని అధికారులే చెబుతున్నారన్నారు. ఇంకా కొన్ని గ్రామాలు ముంపులోనే ఉన్నాయన్నారు. జిల్లా మొత్తం 500 కోట్లపైనే నష్టం వాటిల్లిందన్నారు. రైతుసంఘం నాయకులు జోగి శివకుమార్ మాట్లాడుతూ మాండూస్ తుపాను కారణంగా దివిపాలెం పంచాయతీ రైతులకు సంబంధించి 75 శాతం నారుమళ్లు

ఎల్లవలో కొట్టుకుపోయాయన్నారు. మాగాణి భూముల్లో ఇసుక మేట వేసి ఉందన్నారు. ఒకో రైతుకు ఎకరాకు 15వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోతట్టు ప్రాంతమైన ఎస్వీఆర్సీ కాలేజీ ప్రాంతంలో నివసిస్తున్న 52 కుటుంబాల వారి బట్టలు, బియ్యం, ముడిసరుకులు అన్నీ తడిచిపోయాయన్నారు. అయితే ఇంతవరకూ వారికి ప్రభుత్వ సాయం, నిత్యావసరాలు అందలేదన్నారు. అనంతరం గూడూరు ఆర్డీవో ఎఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామంజి మణి, సుబ్బయ్య, జి.రాజగోపాల్, ఎ.శ్రీనివాసులు, బివి రమణయ్య, ఎ.ప్రసాద్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బి.గోపి, కోటేశ్వరరావు, మహేంద్ర, మురళి, శాంతివర్ధన్ పాల్గొన్నారు.

### చేనేత మగ్గం గుంటల్లో నీరు

తుపాను కారణంగా పది రోజులుగా తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లోని చెన్నూరు, విందూరు, వెంకటగిరి, బంగారుపేట, మార్లగుంట, జంగాలపల్లి గ్రామాల్లోచేనేత కార్మికులకు పనులు లేకుండా పోయాయని, మగ్గం గుంటల్లో నీరు నిలిచిపోయిందని సంఘం కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు తెలిపారు. గూడూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన అనంతరం చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. మగ్గంపైన ఉన్న పడుగు, పేక, నూలు, జరీ ఇవన్నీ పూర్తిగా చెడిపోయాయన్నారు. చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం, 20వేల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, గుర్రం రమణయ్య, వెంకటప్పయ్య, నరసింహులు, ఆర్.శ్రీనివాసులు, బాలయ్య పాల్గొన్నారు.

# 2023-24 క్రెడిట్ ప్లాన్ రూ.14,362.14 కోట్లు : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

'రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు ప్రభుత్వ ప్రవేటు బ్యాంకర్లు సహకరించాలని, బ్యాంకింగ్ సేవల లో మూడవ స్థానంలో ఉన్న మనం మొదటి స్థానానికి చేరుకునే విధంగా సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలి' అని కలెక్టర్ కె వెంకట్ రమణారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లా సలహా కమిటీ (డిసిసి), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ(డి ఎల్ ఆర్ సి ) సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు

కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాల్లో 128 శాతం, ఎం.ఎస్.ఎం.ఇ. లో 91 శాతంగా వుందని, వీటిలో పురోగతి వున్నా , విద్య రుణాలు 54 శాతం మాత్రమే వుందని, విదేశీ విద్యకు కూడా ప్రాదాన్యత కల్పించి వంద శాతం పూర్తి కావాలని సూచించారు. ముద్ర రుణాలు ప్రతి బ్రాంచ్ 2 అన్నది మంజూరు జరగాలని , పి.ఎం.ఇ.జి.పి. రుణాలు మంజూరుపై ప్రత్యేక దష్టి పెట్టగలిగితే ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రవేట్ బ్యాంకర్లు తప్పనిసరిగా 40 శాతం ప్రభుత్వ ప్రాదాన్యతా రంగాలకు రుణాల మంజూరు వుండాలని అన్నారు. గూడూరు నందు టిడ్కో ఇళ్ళు అద్భుతంగా నిర్మాణాలు జరిగాయని, 150 దరఖాస్తులు బ్యాంకర్ల వద్ద పెండింగ్ వున్నాయని, నెలఖారుకు మంజూరు కావాలని సూచించారు. జగనన్న గహనిర్మాణాల లబ్దిదారులకు సంఘాల సభ్యులకు రూ.35 వేలు మంజూరు చేశారని, సంఘాల్లో లేని సభ్యులకూ రుణ మంజూరుకు సహకరించాలని సూచించారు. జిల్లా ప్రాతినిద్య (యునియన్ బ్యాంక్)లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆర్. సుబాష్ జిల్లా అధికారులతో సమన్వయం బాగుందని అభినందిచారు. లీడ్ బ్యాంక్ కన్వినియర్ పి.పూర్ణిమ వివరిస్తూ జిల్లాలోని బ్యాంకర్లు ఉద్యమ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయగలిగితే 100 శాతం ప్రగతి సాధ్యమని, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జిల్లలో బ్యాంకింగ్ సేవలు మరింత అందిచగలమని , బ్యాంకింగ్ లిటరసీ కార్యక్రమాల్లో పాల్గోనగలిగితే సైబర్ క్రైం నివారించి బ్యాంక్ అకౌంట్లు కు భద్రత వుంటుందని సూచించారు.

2023-24 తిరుపతి జిల్లా క్రెడిట్ ప్లాన్ 14,362.14 కోట్లు బుక్ లేట్ నాబార్డ్ డి. డి. ఎం .సునీల్ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించి జిల్లా మొదటి క్రెడిట్ ప్లాన్ అని , గత సంవత్సర ప్రణాళిక అమలుతో పోల్చి సిద్దం చేసామని వివరించారు. యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి జి.రాంప్రసాద్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జయకుమార్ , ఇండియన్ బ్యాంక్ ఎజిఎం రాజేష్ , ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శైలేంద్ర పాల్గొన్నారు.

# డేటాసైన్స్‌తోనే భావి యువతకు భవిష్యత్

**నేడు ఎస్వీయులో నూతన కోర్సులు ప్రారంభం**
**ఎక్సాఫ్లూయిన్స్ సంస్థ సీఈఓ రవికిరణ్ వెల్లడి**

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)/ తిరుపతి సిటి**

మారుతున్న కాలానుగుణంగా సాఫ్ట్వేర్ సేవలను విస్తరించడానికి తనదైన శైలిలో దూసుకెళ్తున్న ఎక్సా ఫ్లూయిన్స్ సాఫ్ట్వేర్ సంస్థ నూతన ఆలోచనలతో యువతకు డేటా సైన్స్ రంగంలో మంచి ఉపాధి అవకాశాలు పొందేలా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు డేటా సైన్స్ లో ఎంఎస్, పిజి డిప్లొమా కోర్సులను ప్రవేశపెడుతోందని ఎక్సా ఫ్లూయిన్స్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో రవికిరణ్ తెలిపారు. బుధవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయ నగర్ లో గల ఎక్సా ఫ్లూయిన్స్ సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రవాసి భారతీయ సమ్మాన్ అవార్డు గ్రహీత డాక్టర్ కిరణ్ సి.పటేల్ ముఖ్య అతిథిగా, ఎస్వీయూ విసి రాజారెడ్డి సమక్షంలో నూతన కోర్సులను ప్రారంభించనున్నామన్నారు. ఈ కోర్సు ద్వారా

విద్యార్థులు డేటా ఎనలిస్టులుగా బ్యాంకింగ్ రంగంలో, పరిశ్రమల రంగాల్లో రాణించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. రెండేళ్ల కాల పరిమితితో ఉండే ఈ కోర్సులు ద్వారా సాఫ్ట్వేర్ సేవలను ఇతర రంగాలకు అందించడానికి ఉపయుక్తమవుతుందని, ఆదిశగా నైపుణ్యతను పెంపొందించుకున్న అభ్యర్థులకు ఎక్సా ఫ్లూయిన్స్ సంస్థలోనే ఉపాధి అవకాశాలను ఇవ్వనున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ ఎక్సా ఫ్లూయిన్స్ సంస్థ ద్వారా సాఫ్ట్వేర్ సేవలతో పాటుగా హెల్త్ కేర్, భీమా, బ్యాంకింగ్, ఫైనాన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ 4.0, ఐఒటి, సప్లై చైన్ ఇలా అనేక సేవలను అందిస్తున్నామన్నారు. ఈ నూతన కోర్సుల నిర్వహణ, మూల్యాంకనం మొత్తం వర్సిటీ వారి పర్యవేక్షణలోనే జరుగుతుందని రూసా సీఈవో వంశీకష్ణ రాయల్ తెలిపారు. ఈ కోర్సుల్లో బోధన ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో జరుగుతుందని, ఆఫ్ లైన్ క్లాసులకు 30 పరిమితితో ఉంటుందని, ఆన్లైన్ క్లాసులకు అభ్యర్థులను బట్టి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. డేటా సైన్స్ రంగంలో రాణించాలనుకునేవారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్సా ఫ్లూయిన్స్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ టీఎన్ శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

దేశంలో మూడవ అతి పెద్ద ప్రైవేట్ బ్యాంకులో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ తమ గ్రామీణ బ్యాంకు శాఖను శ్రీ సిటీ చిల్ల మథూర్ వద్ద బుధవారం నూతన శాఖ ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి కస్టమ్స్ స్పెసిఫైడ్ ఆఫీసర్ మధుబాబు శ్రీ సిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నాగరాజన్, శ్రీ సిటీ బిజినెస్ రాకేష్ ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా యాక్సిస్ బ్యాంక్ భారత్ బ్యాంకింగ్ హెడ్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ మునీష్ షార్దా మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మార్కెట్‌లు యాక్సిస్ బ్యాంక్ దష్టి సారించిన అతి కీలకమైన మార్కెట్‌లు. ఈ నూతన శాఖతో విస్తత శ్రేణి బ్యాంకింగ్ సేవలను ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అందించ నున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు నూతి చక్రవర్తి, రీజనల్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ ఎం హరనాథ్, సర్కిల్ హెడ్ ఆంధ్ర బీ ఎం వెంకట్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

జిల్లాలోని వివిధ కోర్టులలో, హైకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసులు, కంటెంప్ట్‌కు రాకుండా కేసులపై దష్టి సారించి పరిష్కర దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓలను, తహశీల్దార్లను జిల్లా కలెక్టర్ కే. వెంకటరమణ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో రీ సర్వే వేగవంతానికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి అధికారులు, ఆర్.డి.ఓ లు, తహశీల్దార్లు కలెక్టరేట్ రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ న్యాయవాదులతో సంప్రదించి సకాలంలో కౌంటర్ ఫైలింగ్ లు చేయాలని సూచించారు. రెవెన్యూ సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారులకు సకాలంలో స్పందించి వారికి పరిష్కారం చూపాలన్నారు. రీ సర్వేకు సంబంధించి భూ రికార్డుల స్వచ్ఛీకరణ జిల్లాలో 1051 గ్రామాలకు గానూ ఇప్పటివరకు 69 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయగలిగామని, మిగిలిన గ్రామాలలో ప్రీ డ్రోన్ సర్వే, గ్రౌండ్ ట్రూథింగ్, నోటీసు 19 వంటివి చేపట్టాలని అన్నారు. ఏకకాలంలో మిగిలిన గ్రామాలలో రీ సర్వే చేయడానికైనా సిద్ధంగా ఉండాలని అందుకోసం గూగుల్ ఎర్త్ , జియో ట్యాగింగ్ వంటివి వేగవంతం చేయడానికి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలనాన్నరు. రీ సర్వే సమయంలో సర్వే చేస్తున్న భూమికి సంబంధించి ముందుగా చుట్టు పక్కల భూముల సర్వే నంబర్ల గల యజమానులకు నోటీస్ లు అందచేసి సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. జయరాములు, జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు కనకనరసా రెడ్డి, రామారావు, రోజ్ మాండ్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## త్వరలోనే చెక్‌పోస్టుల్లో స్కానర్లు : టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి

**ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)**

చెక్‌పోస్టుల్లో త్వరలోనే స్కానర్లు ఏర్పాటు చేసేందుకు ఏడీజీపీ రవిశంకర్ సుముఖంగా ఉన్నారని టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి చెప్పారు. రెండు రోజులుగా చెక్‌పోస్టులను ఆయన తనిఖీ చేసి, లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీవారిమెట్టు వద్ద స్మగ్లర్ల రాకపోకల వివరాల గురించి స్థానికులతో మాట్లాడారు. పలు ప్రాంతాల్లోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్దకు వెళ్లారు. ఫీల్డ్ ఆపరేషన్‌లో జరుగుతున్న విధానాలు, వాటి మార్పులు చేర్పులపై అటవీ సిబ్బందితో చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని పాత నేరస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతలు తీసుకున్న తరువాత స్థానిక పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు ఫీల్డ్ ఆపరేషన్ చేపట్టానని తెలిపారు. ఎర్రచందనం పరిరక్షణకు కార్యాచరణ

గురించి వివిధ శాఖల అధికారులతో చర్చించినట్లు తెలిపారు. పరిశీలించేందుకు పోర్టులకు వెళ్లనున్నట్లు తెలిపారు. త్వరలోనే పొరుగు రాష్ట్రాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

## రేపు పరిపాలనా భవనం వద్ద వినతి కార్యక్రమం

**తిరుమలలో అన్నమయ్య ఇంటిని పున్ణనిర్మించాలి**

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన తాళ్లపాక అన్నమాచార్యులు నివాసముండిన ఇంటిని కూల్చి ఘోర అపరాధము చేశారని, అన్నమయ్య ఇంటిని పున్ణనిర్మించాలని అన్నమయ్య గహ సాధన సమితి, జై భారత్ సంస్థలు సంయుక్తంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో యాత్ర నిర్వహిస్తూ 11 లక్షల 50 వేల సంతకాలను సేకరించామని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విజయ శంకర స్వామి మాట్లాడుతూ ఈ యాత్రకు కోవిద సహదయ ఫౌండేషన్, చినుకు కల్చర్ సొసైటీ ఇలా అనేక

కళాత్మక సంస్థలు తమ చేయూతను అందించాయన్నారు. 2003 వ సంవత్సరంలో తిరుమలలోని శ్రీ వరాహ స్వామి ఆలయం వెనుక ఉన్న అన్నమయ్య ఇంటిని, అన్నమయ్య పూజించిన హనుమంతుని వారి విగ్రహాన్ని మాడవీధుల విస్తరణలో భాగంగా టిటిడి తొలగించిందన్నారు. నాటినుండి అన్నమయ్య ఇంటిని పున్ణనిర్మించాలని చాలామంది అనేక వినతులు ఇచ్చిన టిటిడి పెడచెవిన పెట్టడం శోచనీయమన్నారు. అక్టోబర్ 5 నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 10వ తేదీ వరకు దాదాపు పదివేల కిలోమీటర్లు యాత్ర నిర్వహించి శ్రీవారి భక్తుల నుండి లక్షా 50 వేల సంతకాలకు చెందిన 115 పుస్తకాలతో ఈనెల 16న టీటీడీ పరిపాలన భవనం వద్ద వినతి ఇస్తామని, అనుమతించని పక్షంలో అదే లక్షమందితో తిరుమలకు వెళ్లి తామే అన్నమయ్య ఇంటిని పున్ణనిర్మించుకోవడానికి పయనమవుతామని హెచ్చరించారు. అన్నమయ్య గహ సాధన సమితి కార్యదర్శి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఫీజులపై టిటిడి శ్వేతపత్రం విడుదల చేయాలి

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

టిటిడి లీగల్ సెల్ పరిధిలో ఉద్యోగస్తులకు, స్థిరచరాస్తులకు, భక్తులకు సంబంధించి ఎన్నో కేసులు హైకోర్టులో, స్థానిక కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయని, శ్రీవారి సొమ్ము ఎంత వెచ్చిస్తున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఓ భక్తుడు నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. లాయర్ ఫీజుల కింద ఏడాదికి ఎంత చెల్లిస్తున్నారో భక్తులకు తెలియాల్సి ఉందన్నారు. కేసులకు సంబంధించి వెంకన్న నిధుల నుంచి కాకుండా సొంత ఖర్చులతో కేసులు జరిపించుకోవాలన్నారు. హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మన్మధ రావు మంగళవారం కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద టీటీడీ ఉన్నతాధికారికి నెల జైలు శిక్ష, 2000 జరిమానా విధించడం టిటిడిలో బ్లాక్‌డే అని పేర్కొన్నారు. టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందన్నారు.

## రేపు కర్నాటకలో శ్రీనివాస కల్యాణం

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

కర్నాటక రాష్ట్రం రామనగర్‌లో డిసెంబర్ 16న, ప్రొద్దుటూరులో 18న శ్రీనివాస కల్యాణాలు జరగనున్నాయి. కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సౌజన్యంతో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీనివాస కల్యాణం జరగనుంది. వేలాదిమంది భక్తులు పాల్గొనేలా రామనగర్ జిల్లా స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీవారి భక్తిఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ప్రొద్దుటూరులో మున్సిపల్ హైస్కూలు మైదానంలో జరగనుంది. గోవిందమాల భక్తబృందం టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇంధన పొదుపు పాటించాలి : ఎస్ఇ

**తిరుపతి టౌన్ :** ఇంధన పొదుపు తప్పనిసరిగా పాటించాలని తిరుపతి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ కష్ణారెడ్డి తెలిపారు బుధవారం నుండి దేశవ్యాప్తంగా జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు డిసెంబర్ 14 నుండి20 వరకు జరుగుతున్నాయన్నారు. యన్. జి.ఓ సంస్థ ప్రతినిధి ఆర్కాట్ కష్ణప్రసాద్ సహకారంతో విద్యుత్ పొదుపు బ్యానర్, ప్లే కార్డులు, సూచిక బోర్డులతో పురవీధులలో భారీ ర్యాలీ గా తరలివెళ్లి ప్రజలకు విద్యుత్ పొదుపు పై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంధన పొదుపు అనేది ప్రతి ఒక్కవిద్యుత్ వాడకం దారులు తెలుసుకోవాలిసిన అవసరం ఉందని, భావి తరాలకు విద్యుత్ అవసరం ఎంతో ఉందన్నారు. ఒక రకంగా చెప్పాలంటే విద్యుత్ పొదుపు అంటే డబ్బు పొదుపు అని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు రాజు రాయల్ , జగన్నాథం, దామోదరం, హేమంత్ , సాయి, పొర్లుదండాలు ఈశ్వర్ పాల్గొన్నారు.

తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవ విభాగం విద్యార్థులు జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నస్వామిపల్లెలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ కళాశాలకు చెందిన డాక్టర్ ఎస్. చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ జి.మమత హాజరై ప్రజెంటేషన్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర పాల్గొన్నారు.

## 'నాక్' పనులు పరిశీలించిన వీసీ

**క్యాంపస్ :** శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలోని ప్రధాన గేటు వద్ద పనులను సకాలంలో పూర్తి చేయాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 27వ తేదీన వర్సిటీలో నాక్ కమిటీ పర్యటనలో భాగంగా వర్సిటీలోని వివిధ విభాగాలను, భవనాలను, క్యాంపస్ లోని ఇతర ప్రదేశాలను విస్తతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న పరిస్థితులను పరిశీలించి అక్కడ క్లీనింగ్ పరిశుభ్రత కల్పించి గోడలకు మంచిగా రంగులు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ లో ఆమె వెంట డిఆర్ గీత వాణి ఉన్నారు.

## రేపు 'విశ్వం'లో మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

**క్యాంపస్ :** తిరుపతి స్థానిక వరదరాజ నగర్‌లోని విశ్వం విద్యా సంస్థలలో ఈ నెల 16వ తారీఖున శుక్రవారము ఉదయం 9: 00 గంటలకు ఉచిత రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. 6 మరియు 9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో డిసెంబర్ 18వ తేదీన నిర్వహించు ప్రవేశపరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించనున్నారు. వివరాల కోసం9399976999, 8688888802 / 03 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

# సిలికా మైన్ తవ్వకాలు వద్దు

**ప్రజాశక్తి -చిల్లకూరు/ కోట**

చిల్లకూరు మండల పరిధిలోని వేలపాలెం గ్రామంలో శ్రీనివాస సిలికామైన్ ప్రజాభిప్రాయ సేకరణ తిరుపతి జిల్లా డిఆర్‌ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించిన వెంటనే స్థానికులు వారి వారి అభ్యంతరాలను తెలియజేశారు. సిలికా మైనింగ్ వల్ల తాము భూములు కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంతమంది సిలికా మైనింగ్ వల్ల తమకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. ఎస్జీవోలు సైతం రైతుల అభిప్రాయాన్ని బలపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ చైతన్య, విఆర్‌ఒ రామచంద్రయ్య, ప్రజాసంఘం నాయకులు ఎల్వీ సుబ్రమణ్యం పాల్గొన్నారు. కోటలో

**ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు**

శ్రీరామాంజనేయ సిలికా మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణఉ జరిగింది. మైనింగ్ వల్ల తమకేమీ అభ్యంతరం లేదని బిఎస్‌పి నాయకులు మీజూరు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ ఇఇ రాజశేఖర్, కోట తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ భవాని పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యరంగంలో అగ్రగామి 'ఎంపవర్'

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ**

దేశంలో మానసిక ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, మానసిక ఆరోగ్యం చుట్టూ ఉన్న భయాలను పోగొట్టేందుకు ఎంపవర్ మెడిక్స్ గ్లోబల్ భాగస్వామ్యం చేసుకుందని ఎం పవర్ ఫౌండర్ డాక్టర్ నీరజ బిర్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ ఆరోగ్య నిర్వహణలో సుదీర్ఘమైన అనుభవాన్ని మెడిక్స్ తీసుకువస్తుంది. భారతదేశంపై అధికంగా దష్టి సారించి 300మందికి పైగా డాక్టర్లను నియమించుకుందన్నారు. ప్రతి వైద్య విభాగంలోనూ సుప్రసిద్ధ స్పెషలిస్ట్‌లను కలిగి ఉండటంతో పాటుగా 8 మిలియన్‌ల మంది వినియోగదారులను అంతర్జాతీయంగా కలిగి ఉందన్నారు. భారతదేశంలో మానసిక ఆరోగ్య రంగంలో అగ్రగామిగా ఎంపవర్ వెలుగొందుతుందని, ఈ భాగస్వామ్యం తమ స్థానాన్ని స్థిరీకరించేందుకు మరో ముందడుగు అవుతుందన్నారు. వైద్య పరంగా అనారోగ్యంతో ఉన్న వారిలో మానసిక ఆందోళ సమస్యలు అతి సహజంగా ఉంటాయన్నారు. ఈ భాగస్వామ్యంతో శారీరక, మానసిక సేవలను ఒకే వేదికపై అందుకోవాలనుకునే రోగులకు ఉపయోగపడుతుందన్నారు. అలాగే పరిశోధన, ఎంగేజ్‌మెంట్, యాక్ససబిలిటీని ప్రోత్సహించి మానసిక ఆరోగ్యం పట్ల ఉన్న భయాలను పోగొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిక్స్ సీఈఓ సైగల్ అజ్మాన్ పాల్గొన్నారు.

## ఎకో సెన్సిటివ్ జోన్లలో రోడ్ల నిర్మాణం చేపట్టండి : ఎంపి

**తిరుపతి టౌన్ :** వాకాడు మండలంలోని దుగరాజపట్నం, రావిగుంట పాలెం, నిడిగుర్తి, పూడిరాయదొరువు, మూల పడవ, చిట్టమూరు మండలంలోని బురదగలి కొత్తపాలెం, ఎల్లూరు, కుమ్మరపాలెం పంచాయతీలు ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్నాయని, ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు తమ మనుగడ సాదించేందుకు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎంపి గురుమూర్తి అన్నారు. సరైన రోడ్ల అనుసంధానం లేక వారు అభివద్ధి చెందిన ప్రాంతాల నుండి దూరంగా నెట్టి వేయబడుతున్నారని కేంద్ర పర్యావరణ అటవీ శాఖామాత్యుల దృష్టికి తీసుకెళ్లారు. అలానే వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్‌కు దక్షిణం వైపున ఉన్న యాక్సెస్ రోడ్డు ఇరుగ్గా ఉందని, అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పశ్చిమ రైల్వేస్టేషన్‌కు ఉత్తరం వైపు రోడ్డు నిర్మాణం చేయాలని గతంలో పలుమార్లు రైల్వే అధికారులతో చర్చించినట్లు తెలిపారు.

## బాధితుడికి శ్రీషిరిడి అక్షయ సేవా సమితి సాయం

**ప్రజాశక్తి-కోట**

మండలంలోని గూడలి పంచాయతీలోని ప్రకాశం కాలనీలో నివాసం ఉంటున్న కటికాల నారాయణ గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య బుధవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబానికి మందుల ఖర్చు నిమిత్తం రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. గతంలోనూ రూ.5 వేలు అందించినట్లు తెలిపారు. ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు పేర్కొన్నారు. అల్లం.రమణయ్యకు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో పంటలకు తెగుళ్లు

**ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు**

గత వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఉద్యాన పంటలకు తెగుళ్లు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉద్యానశాఖాధికారి శివకుమారి సిబ్బందితో కలిసి బుధవారం ఎగువూరు, దిగువూరు పంచాయతీల్లో వర్షానికి దెబ్బతిన్న టమాటో, వంగ, మామిడి తదితర పంటలను పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. యాజమాన్య చర్యలతో తెగుళ్లు నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా అధికారి దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు

**ప్రజాశక్తి-కేవీబీపురం**

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న హెల్త్ కార్డుల సౌకర్యాన్ని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని ఏపీఎంఎస్ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ, విద్యాశాఖ కమిషనర్, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఏపీఎంఎస్ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టీవీ మార్కండేయ, హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, రమేష్‌బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మునిరత్నం కతజ్ఞతలు తెలిపారు.

## వైద్యసిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ**

తిరుపతి ఈఎస్‌ఐ ఆసుపత్రిలో కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టుల నియామకానికి చర్యలు తీసుకోవాలని సమక్షంలో సీసీఆర్ ప్రతినిధులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీసీఆర్ ప్రతినిధులు త్యాగరాజు, శిరీష్‌బాబు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ పరిశ్రమలు మన ప్రాంతానికి రావడం సంతోషకరమని.. కార్మికుల జీతాల నుంచి ఈఎస్‌ఐకి చెల్లిస్తున్నా అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వెళితే సదుపాయాలు లేవని ప్రైవేటు ఆసుపత్రికి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, జక్కల మునస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని.. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. బుధవారం మండలంలోని నెలవాయి పంచాయతీ వేణుగోపాలపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. జనవరి నుంచి పింఛన్లు రూ.2750 అందిస్తారని తెలిపారు. అనంతరం కంచన పుత్తూరు పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్‌నాయుడు, ఎంపీడీవో త్రివిక్రమరావు, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం, కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం

**ప్రజాశక్తి-గూడూరు రూరల్**

గూడూరు పట్టణం గమళ్లపాలెంలోని మెప్మా మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహంలోని నిరాశ్రయలకు బుధవారం అన్నదానం చేశారు. శ్రీకష్ణ సేవా సమితి అధ్యక్షుడు, రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు నిర్వహించారు. కార్యక్రమంలో మస్తాన్, కేర్ టేకర్ రమేష్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆపన్నహస్తం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

నిరుపేద మృతుని కుటుంబానికి ఆపన్నహస్తం అందించారు. బుధవారం మంగళం పరిధిలోని మంగళం పంచాయతీ కష్ణవేణి యాదవ్ కాలనీలో నివాసం ఉంటున్న యు.రవి మంగళవారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. మతుడు రవికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. స్థానికంగా చిన్నపాటి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబాన్ని నడిపే పెద్ద ఒకసారిగా తనువు చాలించడంతో మతుడు రవి భార్య పిల్లల ఏడుపులు అక్కడివారిని కలిచి వేశాయి. విషయం తెలుసుకున్న తిరుమల నగర్ పంచాయతీ వైసిపి ఇంచార్జి గుండ్రాజు శివశంకర్ రాజు ఉచితంగా బాడీ ఫ్రీజర్ ను, పదివేల రూపాయల నగదును రవి కుటుంబ సభ్యులకు అందించారు. స్థానిక వార్డు సభ్యురాలు ఏ. రాజ్యలక్ష్మి, ఆమె భర్త దయాకర్ వారి ఆర్థిక సాయం 5 వేలతో పాటు, మంగళం గ్రామపంచాయతీ నుండి 5వేల రూపాయల సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంగళం పంచాయతీ ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, వార్డు సభ్యులు దినేష్, గణేష్, వైసిపి నాయకులు రాంబాబు, పుష్పరాజు, కన్నయ్య, వాలంటీర్ రమేష్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపాలి

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్**

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ చూపాలని పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య అన్నారు. పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక పోటీలను ఎంఈవో తిరుమలరాజు ప్రారంభించారు. మొత్తం 11 ఉన్నత పాఠశాలల నుంచి 55 ప్రదర్శనలు, ప్రాథమికోన్నత పాఠశాలల 4 ప్రదర్శనలు పోటీల్లో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఆల్టర్నేటివ్ స్కూల్స్ సెక్టోరియల్ ఆఫీసర్ కేడీ సారధి మాట్లాడుతూ భవిష్యత్తులో బాల శాస్త్రవేత్తలను తయారు చేసేలా పాఠశాల స్థాయి నుంచే వారిలోని విజ్ఞాన అభివద్ధిని పెంపొందించేందుకు కషి చేయాన్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి పుష్ప, రాచపాలెం, సైన్స్‌టీచర్ శ్రీనివాసులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

**దొరవారిసత్రం:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంపీడీవో సింగయ్య ప్రారంభించారు. పలు ప్రదర్శనలు చేపట్టారు. ఎంఈవో మస్తానయ్య, కన్వీనర్ ముత్తుస్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత వెలికి తీయడానికే సైన్సు మేళాలు

**ప్రజాశక్తి-సత్యవేడు:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే సైన్సు మేళా నిర్వహిస్తున్నట్లు సత్యవేడు జడ్పీటీసీ విజయలక్ష్మి , చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో రవి ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సైన్సు మేళాలో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రయోగాలపై శిక్షణ అందించాని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, రమేష్, ఎంపీటీసీ ఇంద్రాణి, బాలుర గురుకుల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బుచ్చినాయుడుకండ్రిగ:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించారు. ఎంఈవోతోపాటు ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, పీఈటీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నాయుడు పేట:** పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్సు మేళా నిర్వహించారు. తిరుపతి జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎస్.శివశంకర్ ప్రారంభించారు. అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి మధు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్ , ఎంఈవో కోమలాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బాలాయ పల్లి:** చదువుకోవడంతో సమాజంలో గుర్తింపు.. గౌవరం లభిస్తుందని ఎంపీడీవో వినీల్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు అజ్మీతుల్లఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాణిజ్య సముదాయానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్**

పట్టణంలోని కార్వేటినగర్ కూడలి వద్ద వాణిజ్య సముదాయానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. పుత్తూరులోని సదాశివేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన కోనేరు వద్ద నిర్మాణాలు చేపట్టడంతో ఆలయ అభివద్ధికి సహకారంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, పాలకమండలి సభ్యులు, మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు జాన్ కెనడీ, ఆరేటమ్మ ఆలయ ఛైర్మన్ మనోహర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి మునికష్ణయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్**

మాండూస్ తుపాన్ కారణంగా విజయపురం, నింద్ర, పుత్తూరు, నగరి మండలాలలో పలు పంటలు తీవ్రంగా నష్ట పోయాయని.. రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని.. వారిని ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన తొరూరు పంచాయతీలో పర్యటించారు. పంట నష్ట అంచనాలలో అధికారులు అలసత్వం చూపుతున్నారని.. ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తూ రైతులకు అన్యాయం చేస్తోందని వాపోయారు. ఆయన వెంట చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, సుబ్బు, హేమంత్, చిన్న, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వడమాలపేట మండలం వేమాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపునీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం వేమాపురం రైల్వే అండర్ బ్రిడ్జిను పరిశీలించారు. నీటి నిల్వ అధికంగా ఉండటంతో 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు.

### అరటి సాగుకు తుపాను దెబ్బ

**ప్రజాశక్తి-బాలాయపల్లి**

మాండూస్ తుపాను కారణంగా కాటంబేడు గ్రామంలో అరటి సాగు దెబ్బ తినడంతో బుధవారం వెంకటగిరి,పెరియరం కషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ గోవిందరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరిగిన చెట్లకు ఉన్న రెండు పిలకలను ఉంచుకోవాలన్నారు. చెట్లకు ఎదురు కర్రలు కట్టి సపోర్టు ఇవ్వాలన్నారు. వర్షపు నీటిలో రెండు రోజులు ఉన్నట్లయితే వెంటనే ఆ నీటిని తొలగించి తోటలను ఆరబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి శిరీష, వ్యవసాయశాఖ ఏడీ డాక్టర్ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లిలో...

## విష జ్వరాలపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-కేవీబీపురం**

విష జ్వరాలపై ప్రజలకు అవగాహన అవసరమని.. గ్రామాల్లో వైద్య సిబ్బంది పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ శ్రీలత సూచించారు. బుధవారం కోవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాలతో వ్యాధులు రాకుండా గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని.. విష జ్వరాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

పాలిటెక్నికల్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఉషాదేవి తెలిపారు. ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ లను ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె చెప్పారు. ఇందులో భాగంగానే రాష్ట్ర నైపుణ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ శిక్షణ పూర్తయిన వెంటనే అభ్యర్థులకు స్కిల్ ఇండియా సర్టిఫికెట్‌తో పాటు కంపెనీలలో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. వివరాలకు ఫోన్‌నంబర్ 8121585857 ను సంప్రదించాలని కోరారు.

## గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**ప్రజాశక్తి-దొరవారిసత్రం**

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డీపీవో రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం దొరవారిసత్రం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ కారణంగా గ్రామాలలో పారిశుద్ధం అధ్వానంగా మారిందని.. ప్రతిఒక్కరూ గ్రామాలపై దష్టి సారించి పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లాలని , తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో వెంకట రమణయ్య, ఎంపీడీవో సింగయ్య, ఈవోపీఆర్డీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టికాడు చెరువు పరిశీలన

**ప్రజాశక్తి-బాలాయపల్లి**

మాండూస్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని తహసీల్దార్ అజ్మీతుల్లఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని గొట్టికాడు గ్రామంలో చెరువు కట్ట పరిస్థితిని ఎంపీడీవో వినీల్ కుమార్‌తోపాటు ఆయన పరిశీలించారు. కట్ట పరిస్థితి బాగానే ఉందని.. కట్ట పటిష్టత కోసం తాత్కాలికంగా మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు:** ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 19న చేపట్టనున్న చలో ఢిల్లీ విజయవంతం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరదరాజులు పిలుపునిచ్చారు. ఏపీ ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు తిరుపతి జిల్లా కార్యదర్శి గురుశంకర ప్రసాద్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో చిన్నగొట్టిగల్లు లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుశంకర ప్రసాద్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటాలు చేస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ఈనెల 19వ తేదీన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, జాతీయ అధ్యక్షులు మేడిపాపయ్య ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కార్యక్రమానికి ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వీఆర్వోలపై పనిభారం తగ్గించండి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

వీఆర్వోలపై పనిభారం తగ్గించాలని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు బాలమురళీకష్ణ ప్రభుత్వాన్ని కోరారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం భోజన విరామ సమయంలో వీఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాలమురళీకష్ణ మాట్లాడుతూ వీఆర్వోల 12 న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. లేకుంటే దశలవారీగా ఆందోళనలు ఉధ్ధతం చేస్తామనీ, సహాయ నిరాకరణకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ జరీనాకు వినతి పత్రం అందజేశారు. నారాయణస్వామి, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్న జీవితం ఆదర్శం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

సర్దార్ గౌతు లచ్చన్న జీవితం అందరికీ ఆదర్శనీయమనీ, అనుసరణీయమని తెలంగాణ రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షుడు పల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు. స్వర్ణముఖి నది తీరాన ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి తిరుపతిజిల్లా గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. తిరుకాల పురుషోత్తం గౌడ్, గోపీ గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ ఇంజినీరింగ్ అధ్యాపకులకు అవార్డులు

**క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులకు అవార్డులు దక్కాయి. ఇండియన్ సొసైటీ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఈ అవార్డులను ప్రదానం చేసింది. అధ్యాపకుల బోధన, పరిశోధన, విస్తరణ కషికి గుర్తింపుగా ఈ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో.. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్వీఎస్ సత్యనారాయణ, ప్రొఫెసర్ రమశ్రీ, ప్రొఫెసర్ హేమ ఉన్నారు. వీరిని యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ కె. రాజారెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎండి హుస్సేన్ అభినందించారు.

## హానికర పప్పు అమ్మినందుకు ఆరు నెలలు జైలు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

హానికరమైన మసాల పప్పు వినియోగదారులకు విక్రయించినందుకు జెన్నీ అనే వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ శ్రీకాళహస్తి ఒకటవ అదనపు జిల్లా మేజిస్ట్రేటు నరేంద్రరెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. తిరుపతి ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీశ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగకు చెందిన జెన్నీ అనే వ్యాపారి ఓ స్వీటు స్టాల్ నిర్వహిస్తూ ఉండేవాడు. ఈ దుకాణంపై 2018లో తిరుపతి ఫుడ్ ఇన్స్ పెక్టరు జగదీష్ ఆకస్మికదాడులు నిర్వహించారు. ఆ దుకాణంలో హానికరమైన మసాలా పప్పు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై జగదీష్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శ్రీకాళహస్తి న్యాయస్థానంలో విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జయశేఖర్ వాదించారు. నేరం రుజువు కావడంతో దుకాణదారుడు జెన్నీకి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.

## 17 నుంచి శ్రీవారి ఆలయంలో తిరుప్పావై

**తిరుమల :** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుంది. ఆనాటి సాయంత్రం 6.12 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా ధనుర్మాస ఘడియలు 2023 జనవరి 14న ముగియనున్నాయి.

## వేద విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రిసెర్చ్ ప్రాజెక్టుకు ఎంపిక

**క్యాంపస్ :** వేద విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ రాధేశ్యాంకు రీసెర్చి ప్రాజెక్టు మంజూరయ్యింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 17 లక్షల 48వేల 127 రూపాయలు. రెండేళ్ల కాలపరిమితితో ఈ ప్రాజెక్టు నిర్వహిస్తారు. ప్రపంచాన్ని పీడిస్తున్న ఆత్మహత్య ఆలోచనలకు నివారణగా వేదము, శాస్త్రం, ఇతిహాస పురాణాలలో చెప్పబడిన ప్రాణం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పురాణగాథల నుంచి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కలిగించే మనోవికాస విషయాలను పొందుపరచి వేదమార్గంలో కౌన్సిలింగ్ ఇస్తారు.

## గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**క్యాంపస్ :** తిరుపతిలోని గుర్తింపు లేని పలు కళాశాలల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఆర్ ఐ ఓ రమేష్ బాబుకి గిరిజన జన సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మూడే మహేంద్ర నాయక్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఆర్ ఐ ఓ విచ్చేసిన రమేష్ బాబుని పూలబోకేతో ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతలు అనిల్, రూపేష్ పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగార్థుల వయోపరిమితి సడలించాలి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

వైసీపీ సర్కారు పోలీస్ ఉద్యోగాలకు జారీ చేసిన నోటిఫికేషన్ నిబంధన నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా ఉందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా పోలీసుశాఖలో ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన వైసీపీ సర్కారు, మూడున్నరేళ్ల తర్వాత పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందనీ. నాలుగేళ్ల విరామం తర్వాత పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వెలువడడంతో ఉద్యోగార్థులు సంతోషపడ్డారన్నారు. అయితే వారి ఆనందం గరిష్ట వయో పరిమితి నిబంధనతో ఆవిరైందని వాపోయారు. యువత ఏళ్ల తరబడి పోలీసు ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుంటున్నారనీ, వారికి ఈ నోటిఫికేషన్ వేదన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వయోపరిమితి నిబంధన వలన ఎంతోమంది అనర్హులుగా మారిపోయారనీ, పోలీసు ఉద్యోగార్థుల గరిష్ట వయోపరిమితి కనీసం మూడు సంవత్సరాలు సడలించాలని డిమాండ్ చేశారు.

## ఎస్వీయూలో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం

**క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ ఏ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని ఆర్థిక శాస్త్ర విభాగం గ్యాలరీలో ఉచిత శిక్షణను గత వారం రోజులుగా ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారం రోజుల నుంచి క్యాంపస్ లో చేరినటువంటి మొదటి, ద్వితీయ సంవత్సరం నిరుపేద విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

## తొరూరులో లీకవుతున్న చెరువు పరిశీలన

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్**

మండలంలోని తొరూరు పంచాయతీలో తుపాన్ కారణంగా చెరువు నిండి తూము లీకేజ్‌తో నీరు పంట పొలాలపైకి వచ్చాయి. దీంతో సుమారు 15 ఎకరాలకు పైగా వేరుశనగ, మిరప, జనుము పంటలు నాశనమయ్యాయి. దీంతో పుత్తూరు ఎంపీడీవో ఇందిరమ్మ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంతమ్మ, మండల విస్తరణ అధికారి రవికుమార్, వీఆర్వో జయసింహ, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.